జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం, మే 5, 2024 పేజీలు 7





## బీజేపీ వస్తే రిజర్వేషన్లకు

# రాం రాం

- దేవుడు గుడిలో.. భక్తి గుండెల్లో ఉండాలి..
- బీజేపీ, బిఆర్ఎస్ లకు ఓటేస్తే వృధా
- త్వరలోనే అర్హులందరికీ రేషన్ కార్డులు
- దేవుడి పేరిట "బండి" రాజకీయమా
- ఎంపీగా వెలిచాలను గెలిపించండి
- రాష్ట్ర రవాణా, బీ.సీ. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, మే 4, (ప్రజాజ్యోతి): కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లకు రాం రాం చెబుతుందని రాష్ట్ర రవాణా, బీ.సీ. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విమర్శించారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి పొన్నం మిగతా 2లో..

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి




- బీజేపీ పదేళ్ళలో చేసింది సున్నా
- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్
- ఐదేళ్లలో బండి సంజయ్ చేసిందేమిటి
- ఐదేళ్లలో బండి సంజయ్ ఊరు ముఖాలు చూడలేదు
- బండి సంజయ్ గుడి తేలేదు..బడి తేలేదు
- కాంగ్రెస్ అబద్దాలు చెప్పింది
- రైతులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం- ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ కూడా నెరవేర్చడం లేదు
- పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతునవుతా
- ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలి



## కార్పొరేటర్ల కొనుగోలుపై విచారణ జరపాల్సిందే

- ఒక్కో కార్పొరేటర్ బ్యాంకు ఖాతాలో రూ. 5 లక్షల జమ చేశారు
- సంతలో పశువుల్లా లీడర్లను కొంటున్న కాంగ్రెస్ నేతలు
- బీఆర్ఎస్ అభ్యర్థి నాన్ లోకల్.. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తెలియదు*
- ఆ పార్టీలకు ఓట్లేసి ఏం లాభం?
- బండి సంజయ్ వ్యాఖ్యలు
- బండి సమక్షంలో బీజేపీలో చేరిన కాంగ్రెస్, బీఆర్ఎస్ మాజీ సర్పంచ్, పలువురు నేతలు

ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో: "ఫోన్ ట్యాపింగ్ సొమ్ముతో కాంగ్రెస్ నేతలు సంతలో పశువుల్లా ఇతర పార్టీల నేతలను, కార్పొరేటర్లను కొంటున్నారు. ఒక్కో కార్పొరేటర్ కు రూ.20 లక్షలు ఇస్తున్నారట. ఇంకా బరితెగించి వాళ్ల బ్యాంకు ఖాతాల్లోనే రూ.5 లక్షల చొప్పున జమ చేస్తున్నారట. తక్షణమే ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలి. ఆ లావాదేవీలపై విచారణ చేపట్టాలి. కార్పొరేటర్లతోపాటు డబ్బులిచ్చిన కాంగ్రెస్ నేతలపైనా క్రిమినల్ కేసులు పెట్టి విచారణ చేయాల్సిందే"అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కోరారు. శనివారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఆయా నియోజకవర్గాల మండలాలు చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచుల, నేతలు ఈరోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. కరీంనగర్ దుర్శేడ్ గ్రామానికి చెందిన వివిధ పార్టీ నేతలు 30 మంది.. మాన కొండూరు బెజ్జంకి మండలం వీరాపూర్ మాజీ సర్పంచ్ గన్నమనేని బాల సుధీర్రావు తో పాటు పలువురు ఎంపీ కార్యాలయానికి రాగా వారికి కాషాయ కండువా కప్పి సంజయ్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షుల, మిగతా 2లో..



## కార్పొరేటర్ల కొనుగోలుపై విచారణ జరపాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

ఇన్చార్జులతో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ "కాంగ్రెసోళ్లు చర్చించుకుంటున్నరు. నిన్న కాంగ్రెస్ లో చేరిన కార్పొరేటర్లకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలిచ్చారట. మరో రూ.15 లక్షల నగదు చేతికి అందజేశారట. ఆ డబ్బులను నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే వేశారట. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు వియ్యంకుడి ద్వారానే బేరసారాలు జరిగాయట. ఫోన్ ట్యాపింగ్ సొమ్మునే ఆ కార్పొరేటర్ల ఖాతాలో వేశారట... నేను ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ ను కోరుతున్న. కరీంనగర్ లోని కాంగ్రెస్ నాయకులు, వాళ్ల బంధువులకు సంబంధించిన బ్యాంకు ఖాతాల్లో 5 లక్షల పైబడి జరిగిన లావాదేవీల జాబితాను తెప్పించుకుని విచారణ జరపాలి. వాళ్లపై కేసులు పెట్టి విచారణ జరపాల్సిందే. ప్రజలకు సేవ చేయాలని గెలిపిస్తే సంతలో పశువుల్లా అమ్ముడుపోతారా? వాళ్లపై విచారణ జరపాల్సిందే. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపైనా విచారణ జరపాల్సిందే. కాంగ్రెసోళ్లు పైసలు పంచి ఓట్లను కొనాలనుకుంటున్నారట. ఆ పైసలన్నీ ఫోన్ ట్యాపింగ్ పైసలు.. పొరపాటును తీసుకుంటే మీకు నోటీసులిచ్చే ప్రమాదముంది. జాగ్రత్త"అని హెచ్చరించారు. మోదీ విధానాలు, బీజేపీ సిద్ధాంతాలతోపాటు బండి సంజయ్ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులమై బీజేపీలో చేరినట్లు ఈ సందర్భంగా కాషాయ కండువా కప్పుకున్న నేతలు పేర్కొన్నారు.

## ఈవీఎంల కమిషనింగ్ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



సిరిసిల్ల, మే 4, (ప్రజాజ్యోతి): ఈ నెల 13 న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కోసం ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. శనివారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపడుతున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.ఈవీఎంలపై సీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరు పరిశీలించాలన్నారు. అలాగే స్ట్రాంగ్‌రూమ్ నిర్వహణ వివరాలను ఏఆర్‌ఓలను అడిగి తెలుసుకున్నారు.

**ఫెసిలిటేషన్ కేంద్రాల సందర్శన**

సిరిసిల్ల లోని గీతా నగర్ పాఠశాలలో, వేములవాడ లోని నూతన గ్రంథాలయ భవనంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్, సిరిసిల్ల ఏఆర్ఓ పి.గౌతమి, వేములవాడ ఏఆర్ఓ రాజేశ్వర్, సిరిసిల్ల ఆర్డీఓ రమేష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్లు షరీఫ్ మోహినొద్దీన్, మహేశ్ కుమార్, తదితరులు ఉన్నారు.

# బీజేపీ వస్తే రిజర్వేషన్లకు రాం రాం

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ రామడుగు మండల గుండి గోపాల్ రావు పెట్ బిడ్డ ..మీ బిడ్డ రాజేందర్ రావు నీ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని అయన కోరారు. మొన్నటి ఎన్నికల్లో మేడిపల్లి సత్యం చొప్పదండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు..రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.. నేను హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి.. మంత్రిని అయ్యాను అన్నారు. మీకు భవిష్యత్ లో ఏ ఇబ్బంది ఉన్న చొప్పదండి ఎమ్మెల్యే గా సత్యం.. మంత్రి గా నేను .. ఎంపిగా రాజేందర్ రావు గారు అండగా ఉంటారని అయన భరోసానిచ్చారు. నేను ఆర్టీసి మంత్రిని..రాజేందర్ రావును ఎంపిగా గెలిపిస్తే రామడుగు మండలంలోని ప్రతి గ్రామానికి బస్సు వేసే బాధ్యత నాది అన్నారు. కాంగ్రెస్ ఎంపీని గెలిపించి మాకు మరింత బలాన్ని ఇవ్వాలని అయన కోరారు. బీజేపీ బిఆర్ఎస్ లకు ఓటు వేసి వృదా చేసుకోవద్దు అంటూ అయన హితవు పలికారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే ఆర్టీసి లో మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం అందిస్తున్నాం అన్నారు. 500 కి గ్యాస్ అందిస్తున్నాం.. ఎవరికైనా రాకపోతే mro ఆఫీస్ లో పిర్యాదు చేయండి అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. విద్యుత్ బిల్లు జీరో రాకపోతే అధికారులకు పిర్యాదు చేయాలనీ అయన సూచించారు. 10 లక్షల ఆరోగ్య శ్రీ అందించాం..10 ఏళ్లలో కేసిఆర్ ప్రభుత్వం పెళ్ళిళ్ళు అయి పిల్లలు ఉన్న ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే అరుహులందరికి రేషన్ కార్డులు ఇవ్వబోతుందని అయన తెలిపారు. ఒక్కరికీ కూడా డబుల్ బెడ్రూం రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చొప్పదండి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం..ఎన్నికలు కాగానే నిరుపేదలకు ఇళ్లు ఇస్తామన్నారు కొత్తగా పెన్షన్లు ఇస్తాం.. ఇప్పుడున్న పెన్షన్లు 4000 కి పెంచుతామని అయన పేర్కొన్నారు. బీజేపీ మీ గ్యారెంటీ లు ఏమయ్యాయి అంటున్నారు.15 లక్షలు ఇచ్చాడా..? రైతుల ఆదాయం రెట్టింపు చేశారా..? రైతులకు పెన్షన్ ఇచ్చారా..? తెలంగాణ విభజన హామీలు అమలు చేశారా..? మరి మీకు ఓటు ఎందుకు వేయాలి అంటూ అయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ లక్ష రూపాయల



రుణమాఫీ చేసిందా..? డబుల్ బెడ్రూం లు కట్టారా..? 3016 నిరుద్యోగ భృతి ఇచ్చిందా..? దళిత బంధు ఇచ్చారా...? దళితులకు 3 ఎకరాలు ఇచ్చారా ..? ఏ ముఖం పెట్టుకొని బీఆర్ ఎస్ ఓట్లు అడుగుతుందని అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ 2004–14 మధ్య వైఎస్ఆర్ నాయకత్వంలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేశాం..ఇప్పుడు కూడా నాలుగు నెలల్లో ఇన్ని హామీలు అమలు చేశాం అన్నారు. మొదటి పరీక్ష పాస్ అయ్యం.. నేను ఎమ్మెల్యే అయ్యా... రాజేందర్ రావు ఎన్నిక రెండో పరీక్ష.. రాజేందర్ రావు ఎంపి కావాలి..మూడో పరీక్ష స్థానిక సంస్థల ఎన్నికలు అన్నారు. ఎంపిటిసి ,జడ్పీటిసి, సర్పంచ్ కావాలన్న మీ పోలింగ్ బూత్ లలో మెజారిటీ తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఎవరి బూత్ లలో వారు మెజారిటీ తెచ్చుకోవాలి..వారికే పదవులు.. వారికే నిధులు..ఇస్తామంటూ అయన తెలిపారు. ఈ ఎన్నికలు కీలకమైనవి.. దేశం ,ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది. రాజ్యాంగాన్ని తోలగించే ప్రమాదం ఉంది..రిజర్వేషన్లు ఎత్తేసే ప్రమాదం ఉంది..ఎస్సి ,ఎస్టీ ,బీసీలు తెలంగాణ ఉద్యమంలో ఎలా జేఏసి గా ఏర్పడ్డామో ఇప్పుడు కూడా మన రిజర్వేషన్లు కాపాడుకోవడానికి ఎస్సి ఎస్టీ బీసీలమంతా జేఏసి గా ఏర్పడి పని చేయాలి..ఉపర్ జై శ్రీరాం.. ఆందర్ రిజర్వేషన్ కి రాం రాం..అన్న విధానగా బీజేపీ తీరు ఉందన్నారు. జై శ్రీరామ్ పేరుతో అధికారంలో వచ్చి రిజర్వేషన్లకు రాం రాం చెబుతుందఅంటూ అయన మండిపడ్డారు. దేవుడు గుళ్ళో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలి కానీ బండి సంజయ్ దేవుడు పేరు చెప్పి ఓట్లు అడుగడం సిగ్గుచేటు అన్నారు. బండి సంజయ్ 5 ఏళ్లు ఎంపిగా కేంద్రం లో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి చేసిన పని చెప్పి



ఓట్లు అడగాలన్నారు. రూ.400 ఉన్న గ్యాస్ రూ . 1200 చేశారు, పెట్రోల్ రూ . 60 నుండి రూ . 120 చేశారు..నిత్యవసర ధరలు పెంచారు.. మీకు ఎందుకు ఓటు వేయాలంటూ అయన ప్రశ్నిచారు. దేవుడు పేరు తో మభ్య పెడుతున్నారు..రాజేందర్ రావు రామడుగు బిడ్డ..జగపతి రావు బిడ్డ..ప్రతి ఓటు ఆయనకే పడాలన్నారు. మన వాడు.. చొప్పదండి బిడ్డ రామడుగు నుండి అత్యధిక ఓట్లు రావాలన్నారు. రాజేందర్ రావు ఎంపి కాగానే గుండి గోపాల్ రావుపేట్ నుండి జగిత్యాల వరకు 4 లైన్ల రోడ్డు.. గుండి గోపాల్ పేట నుండి చొప్పదండి కి రోడ్డు వేస్తాం అని అయన హామీ ఇచ్చారు. అన్ని ఊర్లకు రోడ్డు వేసి చొప్పదండి కి కల తెస్తామన్నారు. 7 నియోజకవర్గాల్లో చొప్పదండి నుండి అత్యధిక మెజారిటీ వస్తె అందులో రామడుగు మండలంలో అత్యధిక మెజారిటీ ఇవ్వాలన్నారు. నియోజకవర్గానికి సంబంధించి ఏదైనా పని కావాలంటే గెలిస్తే ముఖ్యమంత్రి దగ్గర ఏదైనా పని కావాలంటే 50 కోట్లు అడిగితే 100 కోట్లు ఇస్తారు..అన్నారు. గత 10 ఏళ్లలో బి ఆర్ఎస్ ప్రభుత్వం వడ్డీలేని రుణాలు ఇచ్చిందా..మేము రాగానే వడ్డీలేని రుణాలు ఇచ్చాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మీ పార్టీ..మీ అందరి ఆశీర్వాదం తో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాజేందర్ రావు గారిని గెలిపించండి. వినోద్ కుమార్ ఎప్పుడైనా కనిపించాడా ...? మీ ఊరు ఇక్కడ కాదు..వరంగల్ ప్యాక్ చేసి వరంగల్ పంపిద్దాం..మీ ఊరు బిడ్డ రాజేందర్ రావుని గెలిపించండి..మీకు ఎప్పటికీ అందుబాటులో ఉంటాడు..నేను ఎంపిగా ఉన్నప్పుడు ఇకడ మోడల్ స్కూల్ తెచ్చా , చెక్ ద్యం లు తెచ్చా..?బండి సంజయ్,వినోద్ కుమార్ ఎంపిగా ఉండి ఏమైనా తెచ్చారా..?అన్నారు.

# దివ్యాంగులు, వయోవృద్ధులు ఇబ్బందులు పడొద్దు

**పోలింగ్ రోజున**
**ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలి**
**మోడల్ పోలింగ్ స్టేషన్లను**
**ఆకట్టుకునేలా తీర్చిదిద్దండి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**ఎన్నికల్లో ప్రత్యేక ఏర్పాట్లపై సమీక్ష**

కరీంనగర్, మే 4, (ప్రజాజ్యోతి): పోలింగ్ రోజున దివ్యాంగులు, వయోవృద్ధులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మోడల్ పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, దివ్యాంగులు, వయోవృద్ధులకు చేపట్టాల్సిన ప్రత్యేక ఏర్పాట్లపై శనివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్లో వీల్ చైర్ ను అందుబాటులో ఉంచాలని సూచించారు. వాలంటీర్లను నియమించుకొని వారి సహాయంతో దివ్యాంగులు, వయోవృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వారి కోసం వాహనాలను కూడా సమకూర్చుకోవాలని తెలిపారు. ఈ మేరకు పోలింగ్ స్టేషన్లల్లో ప్రత్యేక వసతులు కల్పించాలని, తాగునీరు, నీడ వసతి, టాయిలెట్స్, మందులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. పార్లమెంట్ పరిధిలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఐదు మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వీటిని



అందంగా తీర్చిదిద్దాలని, ఓటర్లు ఆకట్టుకునేలా తయారు చేయాలని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్లల్లో ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ ఆయాలకు టీ షర్టులను జిల్లా కలెక్టర్ అందజేశారు.

**100 శాతం ఓటు**
**హక్కును వినియోగించుకోవాలి..**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**ట్రాన్స్ జెండర్లతో సమావేశం**

పార్లమెంట్ పరిధిలో ట్రాన్స్ జెండర్లు అందరూ 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ లోని స్వశక్తి కళాశాలలో ట్రాన్స్ జెండర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న వారితో ప్రత్యేకంగా సమావేశమై ఓటు హక్కు వినియోగించుకునేలా ట్రాన్స్ జెండర్లు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ మేరకు ప్రత్యేకంగా బాధ్యత తీసుకొని మీ వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నారు.

**ఓటింగ్ లో ఉద్యమంలా పాల్గొనాలి**
**–పోలింగ్ శాతం పెంచేలా కృషి చేయండి**
**–జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**జిల్లా సమాఖ్య ప్రతినిధులతో సమావేశం**

గ్రామాల్లో స్వశక్తి మహిళలకు చాలా విలువ ఉంటుంది.. మీ మాట అందరూ తప్పకుండా వింటారు.. ప్రజలందరికీ అవగాహన కల్పించాలి.. పోలింగ్ రోజున ఉద్యమంలా ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ లోని స్వశక్తి కళాశాలలో శ్రీ సీతారామచంద్ర పరస్పర సహాయ సహకార జిల్లా సమాఖ్య ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో ఓటింగ్ 80 శాతం జరిగేలా స్వశక్తి మహిళలు, మెప్మా సిబ్బంది అందరూ కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఎండల దృష్ట్యా ఎన్నికల కమిషన్ అదనంగా ఒక గంట సమయం పెంచిందని చెప్పారు. ఇంటింటికీ తిరిగి అందరూ ఓటు హక్కు వినియోగించు కునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీపిఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, అదనపుడీఆర్డిఓ సంధ్యారాణి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం మాటిస్తే తప్పదు

**మాజీ మండలాధ్యక్షుడు చెదలు సత్యనారాయణ**

కథలాపూర్, మే 4(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం మాటిస్తే తప్పక నెరవేరుస్తుందని, ఇచ్చిన వాగ్దానాలను, హామీలను నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ కథలాపూర్ మాజీ మండలాధ్యక్షుడు చెదలు సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని చింతకుంట రాజారాం తండాలో శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్తిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. బీజేపీ ప్రభుత్వం మతతత్వ రాజకీయం చేస్తూ ప్రజలపై దగా, మోసం చేస్తూ అన్యాయం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా ప్రజల కోసమే పోరుడుతుంది, రైతుల కోసమే కొట్లాడుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్ట శంకర్, వంగ మహేష్, తోట నరేష్, రమేష్, మల్లేశం, గంగారెడ్డి, బోదాసు నర్సయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేహా పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



సుల్తానాబాద్, 04( ప్రజా జ్యోతి): సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన నేహా పాఠశాలను శనివారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సందర్శించారు. ఎమ్మెల్యే విజయరమణారావు జెడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు ను నేహా పాఠశాల ప్రిన్సిపాల్ అన్నమనేని స్వప్న సంతోష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేహా పాఠశాల యజమాన్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఇంటింటికి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



జగిత్యాల రూరల్, మే 4, (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని టీఆర్ నగర్ 47వ వార్డులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ పార్టీ అభ్యర్థి టి జీవన్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జెల్ల రవిందర్,కొండ శ్రీనివాస్,షేక్ సిరాజ్,పోలోజి శ్రీనివాస్,కొండ వేణుగోపాల్,షేక్ దస్తగిరి,ముద్దిన యాదగిరి,జెల్ల సదానందము,సంటి ప్రశాంత్,బాబా గౌడ్,అజీ మోద్దీన్,విగ్నేష్, సింగం గంగరాజం,షేక్ ఇమ్రాన్, బల్లని సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓసీపీలో పని వేళలు మార్చాలని ఏఐటియూసి నిరసన

గోదావరిఖని, మే 4 (ప్రజా జ్యోతి) ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఓసిపి ఫైవ్ లో పని వేళలు మార్చాలని ఏఐటియూసి నిరసన వ్యక్తం చేసింది. శనివారం ఓసిపి ఫైవ్ లో యూనియన్ నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ వైసిపి పై కార్యదర్శి ప్రభుదాస్ మాట్లాడుతూ సింగరేణి ఓపెన్ కాస్ట్ లలో పని చేస్తున్న కార్మికులు ఎండ తీవ్రత వల్ల విధులు సరిగా నిర్వహించడం లేదని, షిఫ్ట్ వేళలు మార్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణలోని ఏడు జిల్లాలు ఇప్పటికే 45 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని, ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని భారత వాతావరణ శాఖ (ఐ ఎం డి) హెచ్చరికలు జారీ చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ ఆరోగ్య శాఖ పరిస్థితి తీవ్రతను నొక్కి చెబుతూ వడగాలుల ప్రభావం ఎక్కువ ఉందని ఆరెంజ్ అలర్టు కూడా జారీ చేసిందన్నారు.



విపరీతమైన ఉష్ణోగ్రతల ప్రభావం కోల్ బెల్ట్ ప్రాంతంలో ఎక్కువగా ఉంటుందని, ఇప్పటికే ఓపెన్-కాస్ట్ ఉద్యోగులు అధిక ఉష్ణోగ్రతలు,వడగాలుల కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అనేక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాంటి పరిస్థితులలో ఓపెన్ కాస్ట్ లలో పనిచేయడం వలన కార్మికులు వడదెబ్బతో పాటు వివిధ అనారోగ్య సమస్యలకు గురవుతారని తెలిపారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల ఎదురయ్యే ప్రమాదాలను పరిగణనలోకి తీసుకుని, ఓపెన్-కాస్ట్ షిఫ్ట్ సమయాల్లో మార్పును అత్యవసరంగా మార్చాలని యాజమాన్యానికి గత నెలలో లేఖ రాసినప్పటికి యాజమాన్యం ఇంతవరకు ఓసిపి లలో పని చేస్తున్న ఉద్యోగులకు షిఫ్ట్ వేళలు మార్చ లేదని తెలిపారు. తక్షణమే షిఫ్ట్ సమయాల్లో మార్పులు చేయాలని, కార్మికుల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రాజెక్టు గారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, చంద తిరుపతి, రాయుడు శ్రీనివాస్, చీకటి అంజయ్య, గోవింద రాజులు, భక్తి శ్రీనివాస్, దాసరి సురేష్, సోమ నర్సయ్య, ఆవుల సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, మహిళా నాయకురాలు నర్మద తో పాటు కార్మికులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రతి కార్మికుడి ఓటు హక్కును వినియోగించుకోవాలి



గోదావరిఖని, మే 4 (ప్రజా జ్యోతి) సింగరేణిలో పనిచేస్తున్న ప్రతీ కార్మికుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ జిల్లా నోడల్ అధికారి,జిల్లా సంక్షేమాధికారి రవూఫ్ ఖాన్ , రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి.హెచ్.శ్రీ కాంత్ విజ్ఞప్తి చేశారు.ఈ నెల 13 న జరగనున్న లోక సభ ఎన్నికల్లో సింగరేణి కార్మికులు తప్పనిసరిగా అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కు ఉపయోగించుకోవాలని కోరారు. స్వీప్ ప్రోగ్రామ్ లో భాగంగా శనివారం ఉదయం ఆర్.జి.వన్ జి డి కె 2 ఇంక్ లైన్ గనిపై సింగరేణి కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని అన్నారు.నీతిగా,నిజాయితీగా ఓటు వేస్తామని కార్మికుల చే ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఓటు విలువ తెలిసేలా పాటలు పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి, ఐ సి డి ఎస్ స్వరూపా రాణి పాల్గొన్నారు.

## జగిత్యాల, బాల్కొండ నియోజకవర్గంకు ప్రత్యేక కోఆర్డినేటర్ గా కల్వకుంట్ల సుజిత్ రావు నియామకం



మెట్ పల్లి ప్రతినిధి మే 04 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల, బాల్కొండ నియోజకవర్గం కు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, టిపిసిసి డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావును శనివారం ప్రత్యేక కోఆర్డినేటర్ గా కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా కల్వకుంట్ల సుజిత్ రావు మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేరుస్తాం

**పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించండి**
**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్ మే 4( ప్రజా జ్యోతి) పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలంలోని గట్టెపల్లి, కదంబపూర్, తొగర్రాయి , మంచిరామి,కనుకుల, గ్రామాలల్లో మహాత్మా గాంధీ ఉపాధి హామీ కూలీలను కలుస్తూ పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో గెలిపించాలని అలాగే సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రవేశపెట్టిన 5 న్యాయ





గ్యారంటీలను వివరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని రానున్న రోజుల్లో మీ సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు..స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తాం.. వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ అందజేస్తాం రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలినీ పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించారు

## నిరుపేద కుటుంబానికి అండగా అంబాల ప్రభాకర్

**మృతిని కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేత**



జమ్మికుంట, మే4( ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పల్లకొండ మైసయ్య గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందగా శనివారం వారి సంవత్సరికం కోసం కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అంబాల ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ కీర్తిశేషులు మైసయ్య మడిపల్లి గ్రామంలోని అన్ని కులాల, అన్ని మతాల ప్రజలతో కలిసి ఉండేవారని ఆయన మరణించడం బాధాకరమని,ఆయన మరణించిన సమయంలో తమకు తెలియకపోవడం చేత వారి కుటుంబానికి అండగా నిలవలేకపోయానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగారం మహేష్, మాడపాటి సురేష్, లోకిని శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు..

## ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా తో అమ్మాయిని వేధించిన వ్యక్తి పై కేసు నమోదు

**జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి**



జమ్మికుంట, మే4( ప్రజా జ్యోతి): ఫేక్ ఇన్స్టాగ్రామ్ ఖాతాని క్రియేట్ చేసి అసభ్యకరంగా ఓ అమ్మాయి గురించి చాట్ చేసిన వ్యక్తి పై కేసు నమోదు అయిన ఘటన జమ్మికుంట పట్టణంలో చోటు చున్నదాని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు..జమ్మికుంట సి ఐ రవి చెప్పిన కథనం ప్రకారం జమ్మికుంట పట్టణానికి చేసిందిన అమ్మాయితో తన ఇంటర్ బ్యాచ్ మెంట్ అయిన హన్మకొండ కు చెందిన సుమంత్ ఫేక్ ఇన్స్టాగ్రామ్ ఖాతా ను క్రియేట్ చేసి అమ్మాయి అవమాన పడేలా అసభ్యకరంగా అమ్మాయి వల్ల అన్నకు ఇన్స్టాగ్రామ్ లో మెసేజ్ చేస్తూ వేధిస్తున్నాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుమంత్ పై కేసు నమోదు చేశామని అన్నారు.. సోషల్ మీడియా వివిధ యాప్లలో తమ సొంత స మాచార ంతోనే ఖాతాలు క్రియేట్ చేసుకోవాలని ఫేక్ ఖాతాలు క్రియేట్ చేసి ఇతరుల హక్కులను భంగం కలిగించే విధంగా మెసేజ్ లు పంపిన ,ఎవరైనా మహిళలను అసభ్యంగా వేధించిన వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటాని అన్నారు..



## ఘనంగా సాయిబాబా 13వ వార్షికోత్సవ వేడుక

### పాల్గొన్న భక్తులు

మెట్ పల్లి ప్రతినిధి మే 04 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో శనివారంసాయిబాబాఆలయంలో సాయిబాబా 13 వ వార్షికోత్సవ వేడుకను నిర్వాహకులు ఘనంగ నిర్వహించారుఈ సందర్భంగ ఆలయంలో ప్రత్యేక పూజలు భజన కార్యక్రమాలను నిర్వహించారు, పల్లకి సేవ అనంతరం హారతి కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ దాత తుమ్మల శ్రీనివాస్ రెడ్డి,ఆలయ కమిటీ నిర్వాహకులు మహాజన్ నర్సింలు, ఏనుగందుల చుక్కయ్య, మంచాల రవీందర్, రాజ్ కుమార్, గుండా గణేష్, మాటేరి రాజమౌళి, ఖ్యాతం రఘుపతి రెడ్డి, నాగేశ్వరరావు లతో పాటు భక్తులు,తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి



ఇల్లంతకుంట మే 4 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ తోనే దేశంలో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ వుట్కూరి రమణారెడ్డి అన్నారు. శనివారం రేపాక గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను కూలీలకు వివరించారు. ఈ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిశాల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దయాసాగర్, ఎంపీటీసీ కథ సుమలత మల్లేశం, ముడపెల్లి చెందు, గన్నేర్వరం శ్రీను, వార్డు నెంబర్లు కమల్ల శ్రీనివాస్, కిష్టారెడ్డి, ఎల్లవ్వ, గూడ బాబు ,యాదగిరి,నందిరెడ్డి ,రామలింగారెడ్డి ,వినయ్ రెడ్డి, రొండ్ల శ్రీను, రేపాక కాంగ్రెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



ఇల్లంతకుంట మే 4 (ప్రజా జ్యోతి) మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో సింగరాయకుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఉపాధి హామీ రాష్ట్ర బృందం సభ్యులు శనివారం రోజున పరిశీలించారు. జాయింట్ కమిషనర్ శ్రీనివాస్ కూలీలతో కొలతలపై చర్చించి , కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలు పరిశీలించి కూలీలను చెల్లింపుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం ఉపాధి హామీ పథకం ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ శేషాద్రి , సభ్యులు అభయ్ కుమార్ , ఏపీడి నర్సింలు , ఎంపిడిఓ శ్రీనివాస మూర్తి ఏపీవో చంద్రయ్య, ఈసీ అర్షద్ పాషా , టిసిఎస్ డి ఆర్ పితిరుమలేష్ , సిసి శ్రీకాంత్ , పంచాయతి కార్యదర్శి సంధ్య, ఆశా కార్యకర్తలు, టెక్నీకల్ అసిస్టెంట్ లు వెంకటయ్య, హారీష్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ , మేట్లు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

### బడా సంపన్నుల పక్షపాతి,

# అశేష ప్రజానీకానికి వ్యతిరేకైన మోడీ బిజెపిని ఓడించండి

కోరుట్ల టౌన్, మే 4 ( ప్రజాజ్యోతీ) జాగో (మేలుకో) తెలంగాణ- తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామీక వేదిక (TSDF) బస్సు యాత్ర కోరుట్ల చేరుకుంది. కోరుట్ల బస్టాండ్ ముందు సభ జరిగింది, ఈ సభలో మాజీ కలెక్టర్ ఐఏఎస్ అధికారి, ఆకునూరి మురళి నైనాల గోవర్ధన్ , ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ తదితరులు ప్రసంగించారు.ఆకునూరి మురళి మాట్లాడుతూ దేశ సంపదను అదాని,అంబానీ తదితర పెట్టుబడిదారులకు అప్పగించి, భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడెసి ప్రజా సంక్షేమాన్ని, సుస్థిర అభివృద్ధిని గాలికి వదిలి అధికారం కొరకు విద్వేషాలు రెచ్చగొడుతూ, సమాజాన్ని విచ్చిన్నం చేసే ప్రయత్నాలు చేస్తున్న మోడిని గద్దె దించాలన్నారు. పదేళ్ల మోడి ప్రభుత్వం చేసిన అన్ని వాగ్దానాలలో విఫలమైంది అని వివరంగా విశ్లేషించి చెప్పారు. ప్రజల మధ్యన విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడిని ఈ ఎన్నికలలో గద్దెదించాలని జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు.జాగో తెలంగాణా, తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక సభలో సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విద్యారంగాన్ని నాశనం చేసి కార్పొరేట్ యూనివర్సిటీలకు



పెద్దపీట వేసి, పేద విద్యార్థులకు విద్య లేకుండా చేశారు అన్నారు. నిరుద్యోగులు ఉన్నత విద్య చదివిన విద్యార్థులకు ఉద్యోగాలు లేవు, పకోడీలు అమ్ముకోవాలని చెప్పారు బిజెపి నాయకులు ,వారి పిల్లలు పకోడీలు అమ్మకుండా ఎందుకు విదేశీ గొప్ప గొప్ప యూనివర్సిటీలో చదువుతున్నారన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని,రిజర్వేషన్ లను ఎత్తివెస్తామని పదే పదే ప్రకటిస్తున్న మోడికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి పన్నుల రూపంలో 12 లక్షల కోట్ల ను వసూలు చేశారు. తెలంగాణకు ఇచ్చింది నామమాత్రం. కార్పొరేట్ల అప్పులను రద్దు చెయ్యడం ద్వారా 16 లక్షల కోట్ల ను అదాని,అంబానీ లాంటి కంపెనీలకు పడా సంపన్నులకు దొచిపెట్టరన్నారు.రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్ లను ఎత్తివేసెందుకు కుట్ర చెస్తున్న మోడిని ఓడించాలన్నారు.నైనాల గోవర్ధన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కి ప్రమాదకరంగా పరిణమించిన మోడీని ఓడించాలి అన్నారు. సమానత్వ వ్యతిరేకి, అసమానత్వాన్ని అంతులేనంతగా పెంచినటువంటి మోడీని గద్దెదించాలి అన్నారు. గుడిలో ఉండాల్సిన దేవుడిని మోడీ బిజెపి, వీధులలోకి లాగి ప్రజల మధ్య విభజనను విద్వేషాలు రెచ్చగొడుతూ దేశాన్ని రావణ కాష్టంగా మారుస్తున్నారు. శాంతియుత భారత సహజీవనాన్ని విచ్చిన్నం చేస్తున్నారన్నారు. సంవత్సారానికి రెండు కొట్ల ఉద్యోగాలను ఇస్తానని, 70 లక్షల విదేశీ నల్ల ధనాన్ని స్వాధీనం చేసుకొని పెదలకు ప్రతి కుటుంబానికి 15 లక్షలు పంచుతానన్న మోడి హమి ని మరిచారన్నారు. బిసిల జనణన చెపట్టడం లేదన్నారు. ఈ బస్సు యాత్రలో ప్రొపెసర్ లు కె.లక్షి నారయణ, ప్రొ"పద్మజాషా, NRI రాయదాస్,ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, చింత భూమేశ్వర్ న్యూ డెమొక్రసీ,సిపిఐ నాయకులు సుతారి రాములు, కాలయ్య ఐ ఎఫ్ టియు నాయకులు,రామ లక్ష్మణ్, పులి కల్పన ,నిర్మల,స్వరూప,శ్రీకాంత్ (పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి), కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతమైన భద్రతా ప్రమాణాలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలు జరగవు

### మెట్ పల్లి డీఈ తిరుపతి

మెట్ పల్లి ప్రతినిధి మే 04 ( ప్రజా జ్యోతి) : ఉన్నతమైన భద్రతా ప్రమాణాలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలు జరుగవని, విలువైన ప్రాణాలు రక్షించుకోవచ్చని మెట్ పల్లి డీఈతిరుపతిఅన్నారు.శనివారం విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా మెట్ పల్లి మండల పరిషత్ లో ఏర్పాటు చేసిన కార్మికుల అవగాహన సదస్సులో పలు సూచనలు చేశారు.క్షేత్ర స్థాయిలో పనిచేసే కార్మికులు హెల్మెట్, సేఫ్టీ బెల్ట్ ధరించి, ఎర్త్ డిశ్చార్జ్ రాడ్ వేసుకొని పనికి ఉపక్రమించాలని కోరారు. తను పని చేయవలసిన ఫీడర్ పై సరియైన లైన్ క్లియర్ తీసుకోవాలని, రెండు ఫీడర్ల క్రాసింగ్ లు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. తోటి ఉద్యోగులతో సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా వినియోగదారులను కూడా జాగృతం చేసే బాధ్యత విద్యుత్ ఉద్యోగులు తీసుకోవాలని అన్నారు. రైతులు వ్యవసాయ పంపు సెట్లకు ఫైబర్ బాక్స్ లు అమర్చుకోవాలని, ఇంటి ఆవరణలో బట్టలు ఆరవేయడానికి దండెము కొరకు జీఐ వైరు వాడవద్దని, తడిబట్టలకు ఇన్సులేషన్ పాడై పోయిన వైరింగ్ తగిలితే షాక్ వల్ల మరణం సంభవిస్తుందని ఇందుకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎవరైనా షాక్ కు గురైతే రక్షించాలన్న ఆత్రుతతో తాకరాదని, ఏదైనా కర్ర సహాయంతో విడదీయాలనిసూచించారు.రైతులు తమ పంటలను అడవి పందుల బారి నుండి రక్షణ కొరకు అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే నేరమని, చేపల వేటకు కరెంటు వాడవద్దని, ఒకవేళ అలాంటి సంఘటనలు మా దృష్టికి వస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.మనుషులు,



మూగ జీవాల ప్రాణాలు చాలా విలువైనవని ఉద్బోధించారు.ఈ సదస్సు లో ఏడీఈ లు మనోహర్, శ్రీనివాస రావు, ఏఈ లు అమరేందర్, వినీత్, సతీష్, శివకుమార్, నవీన్, సబ్ ఇంజినీర్ లు కార్మిక నాయకులు లక్ష్మణ్, రవి, సురేష్, నూనె లక్ష్మణ్ 60 మందిసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కుపై అవగాహన

### వేసవికాలం దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే – 4: కమాన్పూర్ మండలం సిద్దిపల్లి , బుర్రకాయ పల్లి, శాలపల్లి, పెంచికలపేట్, నాగారం గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు శనివారం మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ, ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య ఓటు యొక్క ప్రాముఖ్యత, మహిళ హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు.బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం, బాల్యవివాహాల నిషేధం,గృహ హింస, పనిచేసే చోట లైంగిక వేధింపులకు గురైన సందర్భంలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, మహిళలకు లబ్ధి చేకూరే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, బీమా పథకాలను వివరించారు.అనంతరం ఉపాధి హామీ కూలీలచే ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించి, ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య సూరి, పంచాయతీ కార్యదర్శి వికాస్ కుమార్, రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ లు హరీష్,రాజయ్య, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

### చౌరాస్తాలో కేసీఆర్ ను

## నిలబెట్టిన ఘనత రామగుండం ప్రజలదే

గోదావరిఖని, మే 4 (ప్రజా జ్యోతి) : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిలబెట్టిన ఘనత రామగుండం ప్రజలకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్ కార్పొరేటర్ మహంకాళి స్వామి తెలిపారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కెసిఆర్ రోడ్ షోలో రామగుండం సమస్యలపై మాట్లాడలేదని, మొదటి నుంచి కేసీఆర్ ఈ ప్రాంతంపై వివక్ష చూపెట్టారని పదేళ్ల కాలంలో ఒక్క రూపాయి కూడా ప్రాంత అభివృద్ధికి కేటాయించలేదన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తన 23 ఏళ్ల రాజకీయ జీవితంలో కొప్పుల ఈశ్వర్ ఒక్కరోజు కూడా సింగరేణి కార్మికులను కలిసిన పాపాన పోలేదన, ఇప్పుడు ఓటు కోసం కార్మికులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆక్షేపించారు. కేసీఆర్ బిజెపికి ఓటు వేయాలని పరోక్షంగా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. తన కూతురు కాపాడుకోవడానికి బిజెపికి మద్దతు తెలుపుతున్నారని విమర్శించారు. తాము అధికారం చేపట్టిన వంద రోజులలోనే రామగుండం ప్రాంతానికి రూ.300 కోట్ల నిధులను తెచ్చామని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు గట్ల రమేష్, తిప్పారపు శ్రీనివాస్ ,యుగంధర్, సింహాచలం,మాలెం మధు పాల్గొన్నారు.






ఓటును సద్వినియోగం చేసుకొని
# మంచివారిని ఎన్నుకోవాలి

**21మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి**

మెట్ పల్లి ప్రతినిధి మే 04 ( ప్రజా జ్యోతి ) : ఓటును హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఎన్నికల్లో మంచివారిని ఎన్నుకోవాలని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. శనివారం ఓటర్ల చైతన్య యాత్రలో భాగంగా మెట్ పల్లి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన నాయకులను ఎన్నుకొని ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలనుకోరారు.ఆయనతోపాటు పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

పారుపల్లిలో కడుపునొప్పి భరించలేక
# ఆత్మహత్య చేసుకున్న మహిళ



ముత్తారం మే, 04 (ప్రజా జ్యోతి): మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన జెల్ల రాజేశ్వరి భర్త పేరు సురేష్ 25 సంవత్సరాలు కులం చెంచు గత కొన్ని నెలల నుండి కడుపునొప్పితో బాధపడుతు ఆర్థిక ఇబ్బందుల వలన హాస్పిటల్లో చూపించుకోలేదు. కడుపునొప్పి బాధ భరించలేక ,03 తారీకు శుక్రవారం రోజు సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఏదో పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకొని చనిపోయింది. మృతురాలు కడుపు నొప్పి బాధ భరించలేక ఆత్మహత్య చేసుకుని చనిపోయినట్లు మృతురాలి తండ్రి ఇండ్ల సారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనకు
# ఆకర్షితులై కమలం గూటికి

**మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్**

ముత్తారం,మే 04(ప్రజా జ్యోతి)శనివారం రోజు మంథని బిజెపి పార్టీ కార్యాలయంలో తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ సెల్వం, జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంచి పాలనకు ఆకర్షితులై. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ పార్టీలో చేరారు సునీల్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కొండా పాక సత్యప్రకాష్,కన్వినర్ మల్లామోహన్ రావ్,కో కన్వినర్ నాంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బండి సంజయ్ కి మద్దతుగా కరీంనగర్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం

**విశ్వ కర్మల అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది**
**విశ్వబ్రాహ్మణుల సంఘం నేతలు రంగు భాస్కరాచారి, పాములపర్తి వేణుగోపాలచారి, రాజ బ్రహ్మచార్యులు**






ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో:జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు కరీంనగర్ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం శనివారం సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఈ సందర్భంగా సంఘం నేతలు విశ్వకర్మ యోజన కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ రంగు భాస్కరాచారి, విశ్వబ్రాహ్మణుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి,విశ్వకర్మ కౌశల్ యోజన జిల్లా కన్వీనర్ రాజ బ్రహ్మచారి , ఇతర నేతలు కరీంనగర్లోని ఎంపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దశాబ్దాలుగా విశ్వకర్మ లను అనేక రాజకీయ పార్టీలు వారి స్వార్థంకోసమేవినియోగించుకున్నారని,ఆర్థికంగా రాజకీయంగా విశ్వకర్మల అభివృద్ధికి ఏ రాజకీయ పార్టీ కృషి చేయలేదన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం విశ్వకర్మల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు.చేతి వృత్తుల వారికి ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. బృహత్ ప్రణాళికతో నిరుపేద విశ్వ కర్మ ల కోసం మోదీ ప్రభుత్వం విశ్వకర్మ యోజనపథకాన్నితీసుకొచ్చిందన్నారు.విశ్వకర్మ యోజన పథకం కింద ఎంపిక కాబడిన వారికి ట్రైనింగ్ తో పాటు ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందించిచేయూతనిస్తుందన్నారు. విశ్వకర్మలకు లేబర్ కార్డుతో పాటు అంత్యోదయ కార్డు కూడా ప్రభుత్వం అందిస్తుందన్నారు. గతంలో బిఆర్ఎస్ , కాంగ్రెస్ ప్రభుత్వాలు విశ్వబ్రాహ్మణ గుర్తించిన దాఖలాలు లేవనీ, విశ్వబ్రాహ్మణుల గురించి ఆలోచించేది బిజెపి పార్టీ మాత్రమేన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం విశ్వకర్మలకు పెద్దపీట వేసి విశ్వకర్మ సమ్మాన్ నిధి కింద 13 వేల కోట్ల రూపాయలను కేటాయించడం గొప్ప విషయమన్నారు. విశ్వబ్రాహ్మణుడైన శ్రీకాంత్ చారి తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేశారనీ, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విశ్వబ్రాహ్మణులకు కనీస గుర్తింపు లేదన్నారు. లోగడ జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ మాత్రమే విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించిందనీ, విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ప్రోత్సహించేది బిజెపి పార్టీ మాత్రమేన్నారు.. కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం ప్రధాని మోదీ విశ్వకర్మ ను గుర్తించి 18 రకాల చేతివృత్తుల వారికి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రకటించిందన్నారు. మోదీ ప్రభుత్వం విశ్వకర్మ కౌశల్ యోజన పథకంతో అర్హులను గుర్తించి లబ్ది పొందేలా కృషి చేస్తోందన్నారు. విశ్వకర్మలకు పూర్తి న్యాయం జరగాలంటే కరీంనగర్లో బండి సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు పాముల పర్తి పర్తి వేణుగోపాల చారి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదారం శ్రీనివాస్, విశ్వకర్మ యోజన కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ రంగు భాస్కరాచారి, బీజేపీ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ ,మియాపురం లక్ష్మణ చారి, విశ్వకర్మ కౌశల్ యోజన జిల్లా కన్వీనర్ మంచిర్యాల రాజ బ్రహ్మచారి ,జిల్లా ఉపాధ్యక్షుడు శానగుండా నరేష్, శ్రీరామోజు రామూర్తి ,రుద్రోజు లక్ష్మణాచారి, గర్రెపల్లి శ్రీనివాస్ ,గొల్లపల్లి సదాచారి నందగిరి బలరాం,ఉదారం కనక చారి, అన్నాజి సదానందం, శ్రీమంతుల శ్రీనివాస్ ,పాముల పర్తి దయ సాగర్ ,గుగ్గిళ్ల చంద్రమౌళి ,శానకొండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ గెలుపు కోసం గడప గడపకు ప్రచారం

**నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ నాయకత్వం లో ప్రచారం**

జమ్మికుంట,మే4( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కరీంనగర్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలిపే లక్ష్యంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశానుసారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో గడపగడపకు ప్రచారం ప్రారంభించారు..ఈ ప్రచారం లో భాగంగా సిరిసేడు లోని బూత్ నెంబర్ 228,229 పరిధిలో కురిమిండ్ల చిరంజీవి, రెడ్డి సారంగం ఆధ్వర్యంలో ప్రత్యేక్షంగా ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లలో అమలు చేసిన పథకాలు గడపగడపకు



తీసుకెళ్తు ప్రచారం చేశారు..ఈ సందర్భంగా వారు ప్రచారం లో మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి చెందాలంటే మత విద్వేషాలు లేపే బిజెపి అభ్యర్థికి ఓటు వేయకూడదని, బిజెపి 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర విభజనకు రావాల్సిన నిధులు కేటాయించలేదని, నల్లధనాన్ని దేశ ప్రజల బ్యాంకు ఖాతా లో వేస్తానన్న 15లక్షల కు కనీసం 1 రూపాయి కూడా వేయలేదని అన్నారు. కరీంనగర్ ఎంపీగా ఐదు సంవత్సరాలు బండి సంజయ్ అధికారంలో ఉన్నప్పటికీ 7 నియోజకవర్గాల్లో ఎక్కడ కూడా పర్యటన చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించిన పాపాన పోలేదని, రాముని పేరు చెప్పి ఓట్లు అడిగే బండి సంజయ్ ఇల్లందకుంట అపర అయోధ్య సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు కనీసం హాజరు కూడా కాలేదని, అలాంటి వ్యక్తికి మళ్లీ అధికారం ఇస్తే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంటుందని ప్రజలకు తెలుపుతూ ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నెరెళ్ల కుమార స్వామి,పర్యాల విజయ్,మండల జయమూర్తి,రఫీ, నేరేళ్ళ సచిన్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# టెన్త్ సర్టిఫికెట్ చాలా కీలకం

**కష్టపడితే 100% పాస్ అవుతారు..**
**అందరూ పాస్ అవడమే నా కల..**
**విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి..**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**హుజురాబాద్ లో ఫెయిల్ అయిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం**




ప్రజాజ్యోతి,కరీంనగర్,బ్యూరో:టెన్త్ లో ఫెయిల్ అయ్యామని చదవడం మానేస్తే అక్కడ ఆగిపోతారు.. కష్టపడి చదివితే ముందుకెళ్తారు.. కచ్చితంగా100% పాస్ అవుతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. జీవితంలో టెన్త్ సర్టిఫికెట్ కీలక డాక్యుమెంట్ అని పేర్కొన్నారు. ప్రతి దానికి ఆ సర్టిఫికెట్ ఉపయోగపడుతుందని తెలిపారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లోని మైనార్టీ స్కూల్లో శనివారం 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న ఉద్యోగానికైనా 10వ తరగతి సర్టిఫికెట్ చాలా ముఖ్యమని తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని సూచించారు. నిరాశ చెందకుండా చదవడం, రాయడం తరుచూ నిర్వహించాలని, తద్వారా పదిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. అందరూ విద్యార్థులు పాస్ అవడమే తన డ్రీమ్ అని స్పష్టం చేశారు. 4, 5 సంవత్సరాలు చదువు మానేసిన పిల్లలు 95 మందిలో 72 మంది పాస్ అవ్వడం చాలా సంతోషం కలిగిందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని, ఇతరులతో పోల్చుతూ అవమానించవద్దని సూచించారు. ధైర్యంగా ఉండండి.. మంచిగా చదవండి.. పాస్ కాండి.. మీ వెంట హెచ్ఎంలు, అధికారులం అందరం ఉంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నరసింహస్వామి, ఆర్డీవో రమేష్ బాబు, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంఈఓ అశోక్ రెడ్డి, ఎంఈఓలు కేవీ నరసింహారెడ్డి, వి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను పరిశీలించిన సహాయ రిటర్నింగ్ అధికారి

**ఓటు గోప్యత పాటించేలా పటిష్ట చర్యలు**

**పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పెద్దపల్లి పట్టణంలోపోలింగ్ కేంద్రం 54, ఇతర ప్రాంతాల్లో ఇంటి నుంచి ఓటువేసే ప్రక్రియను పరిశీలించిన సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య**






పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే -04: పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోనీ పెద్దపల్లి పట్టణంలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 54, ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య శనివారం పరిశీలించారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య మాట్లాడుతూ, దివ్యాంగులకు, 85 ఏళ్ళు పైబడిన వృద్ధులకు భారత ఎన్నికల కమీషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న వారి కోసం ప్రత్యేకంగా 12 ఎన్నికల బృందాలను ఏర్పాటు చేసి ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కును సేకరిస్తున్నామని అన్నారు. హోం ఓటింగ్ పోలింగ్ కార్యక్రమం చేపట్టి, 12 బృందాలకు సంబంధించిన సెక్టార్ అధికారులను వాట్స్ అప్ గ్రూప్ గా ఏర్పాటు చేసి నిరంతరం సమాచారం తెలుసు కుంటూ, సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నామని తెలిపారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంంటు న్నామని తెలిపారు. ఇంటి నుంచి ఓటు స్వీకరించే షెడ్యూల్ వివరాలు పోటి చేసే అభ్యర్థులకు అందించామని, వారి ఏజెంట్ లు సైతం బృందాలతో ఓటరు ఇంటి వద్దకు వెళ్ళవచ్చని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగం ప్రక్రియను పరిశీలించిన సహాయ రిటర్నింగ్ అధికారి, ఓటు ఎవరికి వేస్తున్నామనే విషయం ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదని, పోలింగ్ నిర్వహణకు వచ్చిన అధికారులకు, మన కుటుంబ సభ్యులకు కూడా చెప్పాల్సిన అవసరం లేదని, మనకు నచ్చిన వారికి మనం ఓటు వేసుకోవచ్చని, ఎవరి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటరుకు సూచించారు. పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం బ్యాలెట్ పత్రాలతో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, పోలీసు అధికారి, వీడియో మెన్ లతో బృందంగా వెళ్ళి ఓటర్ల నుంచి ఓటు స్వీకరిస్తున్నామని, ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు స్వీకరించే ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీమ్ 1అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి బారి మెజార్టీతో గెలిపించాలి

**ముత్తారం మండలంలో ఎన్నికల విస్తృత ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు**



ముత్తారం,మే 04(ప్రజా జ్యోతి) ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం,మండల అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలకు పెంపు,ఎన్నికలు కోడ్ తరువాత 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందనీ అన్నారు సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు,ఆరోగ్య బీమా 25 లక్షలు,యువతకు 30 లక్షల ఉద్యోగలు కలిపించడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ,ముత్తారం సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్,ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తీగల సత్యనారాయణ రావు,కోట గిరి శ్రీనివాస్,రత్న రవీందర్,నాగరాజు,దేవుని సది, రజాక్,రత్న శంకర్,జిల్లెల్ల రాకేష్, కొలిపాక రవి,మంగలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న 'వొడితల ప్రణవ్'

**నాయకులు, కార్యకర్తల్లో నయా జోష్**





హుజూరాబాద్ / ప్రజాజ్యోతి : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నీ తానై దూసుకుపోతున్నారు. ఇక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు. ఈ సారి పార్లమెంట్ పరిధిలోని హుజూరాబాద్ నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీని సాధించాలనే పట్టుదలతో మండుటెండలను సైతం లెక్క చేయకుండా ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. గత బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ తన ప్రసంగాలతో ప్రజల్లో చైతన్యం, నాయకుల్లో ఉత్సాహం నింపుతున్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేంద ర్రావుతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం, రోడ్ షోలు నిర్వహిస్తూ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. ఓడినా, గెలిచినా తన జీవితం ప్రజలకు అంకితమని, ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుకు మద్దతుగా ప్రసంగిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. వెలిచాల రాజేందర్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా ప్రణవ్ జోరుతో ప్రచారాలు హోరెత్తుతున్నాయి.

# బీజేపీ పార్టీ అభ్యర్థి నీ అధిక మెజారిటీతో గెలిపించండి

**బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ కలాల సాయిచంద్**



కోరుట్ల టౌన్, మే 4, ( ప్రజాజ్యోతి) కోరుట్ల పట్టణంలో 25వార్డులో 168బూత్ లో ప్రతి ఇంటికి తిరుగుతూ నిజామాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరవింద్ ధర్మపురిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది, పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత గా భావించి నిజామాబాద్ పార్లమెంటు బీజేపీ పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి 7 నియోజకవర్గాల కంటే బారి మెజారిటీ ఇవ్వాలని కలల సాయిచంద్ నాయత్వంలో అభివృద్ధి పనులు చెపిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది కేద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల కన్వీనర్ వడ్డపెల్లి శ్రీనివాస్ పిసరినర్సయ తిరుమల వాసు తునికిబాస్కర్ వడ్లకొండ శ్రీనివాస్ ఇట్యాల నవీన్ మర్రిపెల్లి నవీన్ ఎడమనపెల్లి సాయి పత్తిరి వినోద్ బెక్కం ప్రశాంత్ అల్వాల వంశీ పాతర్ల మనిదీప్ సంతోష్ కొమ్ము నవీన్ కంతం రమణ అల్లె లవకుమార్ తదితరులు పాల్గొన్నారు



## గడపగడప కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

వేములవాడ, మే 4, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో శనివారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, కాంగ్రెస్ నాయకులు, ముప్పిడి శ్రీధర్ ,కోయినేని బాలయ్య , హోలీ మహమ్మద్ లు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా భారీ మెజారిటితో గెలిపించాలని ప్రజలను కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి సాధ్యమని తెలిపారు. బీజేపీ, బీఆరెస్ లు పదేళ్ల పాలనలో చేసిందేమీ లేదని అన్నారు. రాబోవు ఎన్నికల్లో రెండు పార్టీలకు బుద్ది చెప్పాలని సూచించారు.

### జీవన్ రెడ్డి గెలుపుకు

## కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

**జువ్వడి నరసింహారావు**



కోరుట్ల మే 4 ప్రజా జ్యోతి: జీవన్ రెడ్డి గెలుపు కొరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరుట్ల నియోజకవర్గాలు కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వడి నరసింహారావు అన్నారు. శనివారం కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజాం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమమనికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వడి నర్సింగ్రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారేటీలను ఇంటింటికి తీసుకవేళ్ళాలని, జీవన్ రెడ్డి గెలుపులో కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్స్ కీలక పాత్ర వహించాలని పార్టీ శ్రేణులకు దిశనిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణారావు ,చెన్నమేనేని శ్రీనివాసరావు,, బి.సి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినిపల్లి సత్యంరావు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు పెరుమాండ్ల సత్యం, రాజేశం, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గురువును సన్మానించిన శిష్యులు

కొడిమ్యాల,మే 04,(ప్రజాజ్యోతి):యాబై సంవత్సరాలు గుర్తు పెట్టుకొని మరీ తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువు గారికి సన్మానం చేశారు శిష్యులు.పూర్తి వివరాలోకి వెళితే మండలంలోని పూడూరు గ్రామానికి చెందిన పైడిపల్లి శ్రీ రంగారావు అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు 1974 వ సంవత్సరంలో కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో ఉపాధ్యాయునిగా పని చేశారు.ఆ సంవత్సరం పదవతరగతి చదువుకున్న విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు.అయితే వృధ్యాప్యంతో ఉన్న తమ గురువు గారు కార్యక్రమానికి హాజరు కాకపోవడంతో వారే గురువు గారి ఇంటికి వచ్చి వారిని సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. చదువు చెప్పే గురువుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు అంటున్నారు.





## గ్రామాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : మంథని మండలం బెస్తపల్లి గుంజపడుగు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందపరిచిన పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, యువజన విభాగం మండల శాఖ అధ్యక్షుడు ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దర్శించుకున్న ఎలక్షన్ అబ్జర్వ్



మల్యాల, మే 4 (ప్రజా జ్యోతి) : తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారంఎలక్షన్ అబ్జర్వ్ అశ్విని కుమార్ పాండే కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వేద పండితులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.

## పోస్టల్ ఓటింగ్ సెంటర్ ను సందర్శించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి హనుమనాయక్

మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : మంథని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ ఓటింగ్ సెంటర్, వోటర్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఆర్డీవో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి హనుమనాయక్ శనివారం సందర్శించి ఓటింగ్ సరళి నీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వోటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లో 1,245 మందికి గాను 32 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్నారన్నారు. పోస్టల్ వోటింగ్ సెంటర్ లో ముగ్గురు ఓటర్లు బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. హోం ఓటింగ్ లో భాగంగా 5 టీంలు మంథని అసెంబ్లీ సెగ్మెంట్ లోని 93 మందికి గాను 86 మంది ఓటు హక్కు వినియెంచుకున్నారని మిగిలిన వారికి మరొకమారు అవకాశం కల్పించనున్నామన్నారు. ఆదివారం ఎలాంటి సెలవు లేదని పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని ఓటర్లను కోరారు. పోస్టల్ ఓటింగ్ సౌకర్యం ఈ నెల 8 సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని, ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**బీజేపీ పదేళ్ళలో చేసింది సున్నా**
**కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**
**ఐదేళ్లలో బండి సంజయ్ చేసిందేమిటి**
**ఐదేళ్లలో బండి సంజయ్ ఊరు ముఖాలు చూడలేదు**
**బండి సంజయ్ గుడి తేలేదు..బడి తేలేదు**
**కాంగ్రెస్ అబద్దాలు చెప్పింది**
**రైతులను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**ఆరు గ్యారెంటీలలో**
**అర గ్యారెంటీ కూడా నెరవేర్చడం లేదు**
**పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతునవుతా**
**ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలి**



కథలాపూర్, మే 4(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు మోసపూరిత హామీలతో ఆరు గ్యారెంటీల పేరు చెప్పి ప్రజలను మోసం చేసిందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కథలాపూర్ మండలంలోని ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ దేవుడి పేరు చెప్పి గారడీ మాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ అభివృద్ధి సాధించిందని ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేసి ప్రజలు మోసపోవద్దని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మేడ లక్ష్మీనర్సింహా రావుతో కలిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ కు ఓటేస్తే కొట్లాడి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లేస్తే విధ్వంసం చేస్తారని అన్నారు. ప్రజలకు అభివృద్ధి కావాలో విధ్వంసం కావాలో తేల్చుకోవాలని అన్నారు. పదేళ్ళ పాలనలో బీజేపీ చేసిన అభివృద్ధి చెప్పుకోలేకనే దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ఐదేళ్లలో నయా పైసా అభివృద్ధి చేయలేదని నియోజకవర్గ ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసిందని 2లక్షల రైతురుణమాఫీ, కళ్యాణలక్ష్మీ లక్షతో పాటు తులం బంగారం, మహిళలకు2500, ఉచిత సిలిండర్, రైతు భరోసా 15000, రైతు కూలీలకు 12000, పెన్షన్ 4000, వంటి హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు. యాసంగి పంటకు 500ల భోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ప్రభుత్వం నోరుమెదపడం లేదని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టడం ఖాయమని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి నన్ను ఎంపీగా గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రాజెక్టులు ఎండి కరువు వచ్చిందని, పదేళ్ల కేసీఆర్ పాలనలో పచ్చటి పంటలు కనిపిస్తే.... కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా ఎండిన పొలాలు, నెర్రెలు బారిన ప్రాజెక్టులు కనిపిస్తున్నాయని ఆరు గ్యారెంటీలు అనే అబద్దాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,మంత్రులు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఉన్నారని అన్నారు. ఐదేళ్లలో బండి సంజయ్ చేసిందేమీ లేదని...ఐదేళ్లలో 7 నియోజకవర్గాల్లోని ఊర్ల ముఖం కూడా బండి సంజయ్ చూడలేదని...ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్ల కోసం వస్తున్నారని అన్నారు. దేవుడి పేరుతో బండి సంజయ్ ఓట్లు అడుగుతున్నాడని....బండి సంజయ్ కి ఓట్లు వేసి మోసపోవద్దని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి చల్మేడ లక్ష్మీనర్సింహా రావు, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, మాజీ టెక్స్ టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, లోక బాపురెడ్డి, ఎంపీపీ రేవతి, జడ్పీటీ సి భూమయ్య, వైస్ ఎంపీపీ కిరణ్ రావు, బీఆర్ఎస్ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మే -04:హజ్ యాత్రీకులకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వ్యాక్సినేషన్ వేసినట్లు అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ జి .వి శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా ఆసుపత్రి నందు గల తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల కొరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆసుపత్రిలోనే డయాగ్నస్టిక్ హబ్ వద్ద ప్రత్యేక వాక్సినేషన్ శిబిరం ఏర్పాటు చేశామని, హజ్ యాత్రికులు వ్యాక్సినేషన్ కోసం హైదరాబాద్ వెళ్లకుండా మన జిల్లా కేంద్రంలోనే వ్యాక్సిన్ వేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరంలో మొత్తం 22 మందికి క్వాడ్రివాలెంట్ మెనింగోకోకల్ మెనిన్ జైటీస్ వ్యాక్సిన్ సీజనల్ ఇన్ ఫ్లూఏంజా వ్యాక్సిన్ , ఓరల్ పోలియో వ్యాక్సిన్ లు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ రమాకాంత్, జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శౌరయ్య, జిల్లా ఇమ్యూనైజెషన్ అధికారి డాక్టర్ పి. కృపాబాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నికల ప్రచారం

**మార్కింగ్ వాక్ లో ప్రజలతో మమేకం**

సిరిసిల్ల, మే 4, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మార్నింగ్ వాక్ లో భాగంగా రైతు బజార్ వద్ద హోటల్ లో టీ తాగి, ఈ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ కుమార్ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం నుంచి నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలో ఉన్న మార్కెట్ తోపాటు, అక్కడ ఉన్న ప్రజలు కార్మికులతో ముచ్చటించారు. పలువురి ఇళ్లకు వెళ్లి ఓటుని అభ్యర్థించారు. పట్టణంలో మూడు నాలుగు వార్డుల్లో కార్నర్ మీటింగ్లను కూడా నిర్వహించారు. దీంతో కేటీఆర్ ఉదయం పర్యటనతో సిరిసిల్ల పట్టణంలో సందడి నెలకొంది.







